

పింఛన్ల పంపిణీ పూర్తి చేయాలి : కమిషనర్

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందజేస్తున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ ప్రక్రియను నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని ప్రతి ఒక్క వార్డు సచివాలయ పరిధిలో వంద శాతం పూర్తి చేయాలని కమిషనర్ వై ఓ నందన్ ఆదేశించారు. స్థానిక స్నేహ నగర్ రెండవ వీధిలో పెన్షన్ పంపిణీ ప్రక్రియలో కమిషనర్ పాల్గొని లబ్ధి దారులకు స్వయంగా పెన్షన్ మొత్తాలను గురువారం అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఐ.వి.ఆర్ ఫోన్ కాల్ ద్వారా పెన్షన్ దారుల అభిప్రాయ సేకరణలో వారు తెలియజేసే సంతృప్తి స్థాయిని పరిగణలోకి తీసుకుంటారని,పెన్షన్ లబ్ధిదారులతో వినయ పూర్వకంగా వ్యవహరించాలని సూచించారు.

పింఛన్లు పంపిణీ చేస్తున్న కమిషనర్

నెల్లూరు అభివృద్ధి నాదీ బాధ్యత..!

- ◆పరిశ్రమలు 'ఆనం' తీసుకురావాలి
- ◆భ.ని.కా. కష్టాలు చూశాను
- ◆ఇసుకను ఉచితంగా తీసుకెళ్లండి
- ◆ జూన్‌లో 86 వేల కొత్త పింఛన్లు
- ◆నారంపేట ప్రజావేదికలో సిఎం చంద్రబాబునాయుడు

మేడే సందర్భంగా ఆత్మకూరులో భ.నికా కార్మికులతో కలిసి పనిచేస్తున్న సిఎం చంద్రబాబునాయుడు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

నెల్లూరు జిల్లాను ఎంతగానో అభివృద్ధి చేయడం నా బాధ్యతగా తీసుకుంటానని ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబునాయుడు అన్నారు. ఒక్కరోజు పర్యటన నిమిత్తం గురువారం ఆయన ఆత్మకూరు నియోజకర్గంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మధ్యాహ్నం 12 గంటలకు వచ్చిన ఆయనకు మంత్రులు, ఉన్నతాధికారులు ఘనంగా స్వాగతం పలికారు. మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. తొలుత నెల్లూరుపాలెంలో గిరిజన కుటుంబాన్ని సందర్శించారు. వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. భర్తను కోల్పోయిన సుష్మితకు పింఛన్ అందజేశారు. ఆమెకు డిఎస్‌సి కోచింగ్ ఇప్పించి, తన కుమార్తెను గురుకుల పాఠశాలలో చేర్పించాలని కలెక్టర్ ఒ. ఆనంద్‌ను ఆదేశించారు. అక్కడ నుంచి ఓ కళ్యాణ మండం వద్ద కూలీ పనులు చేస్తున్న భవన నిర్మాణ కార్మికులను సిఎం కలిశారు. ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడే సందర్భంగా కలవడం ఆనందంగా ఉందన్నారు. వారితో మాట్లాడి వారు చేస్తున్న పనులు పరిశీలించారు. టకారు, పార పట్టి కార్మికులకు మట్టి పోశారు. ఎండలో కార్మికులు పడుతోన్న కష్టాన్ని చూసి, భవన నిర్మాణ కార్మికులకు ఎప్పుడు పని ఉండేలా చూస్తానని హామీ ఇచ్చారు. వారు అడిగిన చిన్న చిన్న పనులు చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం నారంపేట ప్రాంతంలో ఏర్పాటు చేసిన 11 ఎంఎస్ఎంఇ పార్కులను వర్చువల్‌గా ప్రారంభించారు. అక్కడే ఏర్పాటు చేసిన ప్రజా వేదికలో ఆయన పాల్గొన్నారు. అనంతరం టిడిపి కార్యకర్తలు, నాయకులతో మాట్లాడారు. నారంపేట ప్రజావేదికలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ నెల్లూరు జిల్లా పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. రామాయపట్నం వద్ద రూ.95 వేల కోట్లతో పెట్రోల్ పరిశ్రమ, శ్రీసిటిలో రూ.5వేల కోట్లతో పరిశ్రమలు, దగదర్తి విమానాశ్రయం అంతా ఒకటి తరువాత ఒకటి పూర్తి చేస్తామన్నారు. ఆత్మకూరు నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని, ఇక్కడ పరిశ్రమలు తీసుకొచ్చే బాధ్యత ఆనం రామ నారాయణరెడ్డి తీసుకోవాలన్నారు. ఇంటికో పారిశ్రామిక వేత్తను తయారుచేయడమే ఎన్‌డిఎ ప్రభుత్వ లక్ష్యమని అందులో భాగంగానే 175 నియోజకవర్గాల్లో 175 ఎంఎస్ ఎంఇ పార్కులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. 20 లక్షల ఉద్యోగాల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గత పాలకుల నిర్వాకంతో భవన నిర్మాన కార్మికులు ఉపాధి కోల్పోయి రోడ్డున పడ్డారని, వారిని ఆదుకునే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని తెలిపారు. నారంపేటలో ఒక మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని,. 175 నియోజకవర్గాల్లో 175 ఎంఎస్ ఎంఇ పార్కులు ఏర్పాటు చేయబోతున్నామని, . ఎవరైనా సరే నేరుగా వచ్చి ఫ్యాక్టరీ పెడితే చాలు. మిగిలిన కరెంటు, షెడ్ల ఏర్పాటు, ఇతర మౌలిక సదుపాయాలన్నీ ఇక్కడ తామే కల్పిస్తామన్నారు. 20 లక్షల మందికి ఉపాధి కల్పిస్తామన్న మాటకు కట్టుబడి ఉన్నామని . ప్రభుత్వంపై నమ్మకంతో రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయని, దీనివల్ల యువతకు ఉద్యోగాలు వస్తాయన్నారు. ఎమ్మెల్యేలు వారి నియోజకవర్గాల్లో యువతకు ఉద్యోగాలు కల్పించే బాధ్యత తీసుకోవాలన్నారు. . రైతులూ పారిశ్రామికవేత్తలుగా తయారుకావాలి. రైతులు కూడా ఎంఎస్ ఎంఇ పార్కులు పెట్టవచ్చునని, అందుకు అవసరమైన అనుమతులు ఇస్తామని తెలిపారు. పదెకరాల్లో నానో పార్కు, వందెకరాల్లో ఎంఎస్ఎంఇ, వంద ఎకరాలకు పైగా ఉంటే మేజర్ పార్కులు ఏర్పాటు చేసుకోవచ్చునని, ఆడబిడ్డలు కూడా ఇండస్ట్రీలు పెట్టి ఆర్థికంగా బలోపేతం కావాలన్నారు. ప్రపంచ కార్మికుల దినోవత్సవం మేడే అన్ని కార్మికులు పోరాడి సాధించుకున్నారని గుర్తు చేశారు. దేశంలో 85 శాతం అసంఘటిత కార్మికులే ఉన్నారని, అందులో 65 శాతం వ్యవసాయంపైనే ఆధారపడుతున్నారన్నారు. పేదలకు 100 రోజులు పనిచేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. భవన నిర్మాణ కార్మికుల కష్టాలు స్వయంగా చూశానని, మండుటెండలో ఇనుప రాడ్లతో వారు పనిచేస్తారని, వారిని ఆదుకునే బాధ్యత ప్రభుత్వానిదే అన్నారు. కార్మికుల్లో 56 శాతం మహిళలే ఉన్నారన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల భవన నిర్మాణ కార్మికులు ఉపాధి కోల్పోయి రోడ్డున పడ్డారన్నారు. ఇసుకను ఇతర రాష్ట్రాలకు బ్లాక్‌లో తరలించారని,. ఇసుక ద్వారా ప్రభుత్వానికి వచ్చే వేల కోట్ల ఆదాయాన్ని వదులుకుని మరీ ఇసుకను ఉచితంగా అందిస్తున్నామన్నారు. భవన నిర్మాణ కార్మికులకు చేతినిండా పని ఉండాలని, . భవనాలు కడితే వారికి ఉపాధి లభిస్తుంది. సంపద పెరుగుతుంది. భవిష్యత్తులో ఆదాయం వస్తుందన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం వచ్చాక భవన నిర్మాణాలు, లే అవుట్ల అనుమతులు సులభతరం చేశామన్నారు. నిర్మాణ రంగాన్ని ప్రోత్సహిస్తున్నామని, . నాలా చట్టాన్ని రద్దు చేశామన్నారు. జూన్‌లో రాష్ట్రంలో కొత్త పింఛన్ కోసం దరఖాస్తు చేసుకున్న 86 వేల మందికి పరిశీలించి అందిస్తామన్నారు. రామాయపట్నంలో రూ.95 వేల కోట్ల వ్యయంతో బీపీసీఎల్ రిఫైనరీ వస్తోందని, . కావలి పక్కన దగదర్తి ఎయిర్ పోర్టు త్వరలో ప్రారంభిస్తామని, . శ్రీ సిటీ ఇక్కడే ఉందని, రూ.5 వేల కోట్ల వ్యయంతో ఎల్‌జీ వస్తోందని, . 10 వేల ఉద్యోగాలు కల్పిస్తామస్తారు. . సీమను గ్రీన్ ఎనర్జీ హబ్‌గా తయారుచేస్తామన్నారు. సమావేశంలో జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి ఎండి ఫరూక్, మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, టిజి భరత్, కె. శ్రీనివాస్, టిజె జనార్ధన్, వాసంశెట్టి సుభాష్, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, బీద మస్తాన్‌రావు, ఎంఎల్‌సి బల్లి కళ్యాణ్, కలెక్టర్ ఒ ఆనంద్, ఎస్‌పి కృష్ణకాంత్ టిడిపి నాయకులు గిరినాయుడు, డిసిసిబి ఛైర్మన్ మెట్టుకూరు ధనంజయరెడ్డి, తోపాటు జిల్లాలోని టిడిపి నేతలు, జిల్లా అధికారులు హాజరయ్యారు.

పింఛన్ పంపిణీ చేస్తున్న సిఎం చంద్రబాబునాయుడు

కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి..!

ఘనంగా మేడే వేడుకలు - నగరంలో భారీ ర్యాలీ

మేడేని పురస్కరించుకుని నగరంలో కార్మికులు చేపట్టిన మహాప్రదర్శన దృశ్యం

ప్రజాశక్తి-నెల్లూరు

పోరాడితే పోయేదేమీ లేదని..ం బానిస సంకెళ్లు తప్ప అన్న నినాదాన్ని కార్మికులందరూ స్ఫూర్తిగా తీసుకుని కార్మికులందరూ ఐక్యపోరాటాలకు సిద్ధం కావాలని సిపిఎం నాయకులు కార్మికులకు పిలుపునిచ్చారు. గురువారం ప్రపంచ కార్మికుల దినోత్సవం, కమ్యూనిస్టు ఉద్యమనేత , జిల్లా వాసి అయిన పుచ్చలపల్లి సుందరయ్య జయంతిని పురస్కరించుకోని ఆ మహోన్నత వ్యక్తి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. సాయంత్రం ఎబిపెం కాంపౌండ్ ప్రాంతం నుంచి ఆర్‌టిసి బస్టాండ్ వరకు కార్మికులు భారీ ప్రదర్శన నిర్వహించారు. సిపిఎం నాయకులు మీడియాతో మాట్లాడుతూ కార్మికులందరూ ఏకతాటిపై నిలిచి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేసి ప్రాణాలర్పించి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను కేబిజెపి ప్రభుత్వం కార్పోరేట్లకు వంత పాడుతూ, వారికి మేలు చేకూరే విధంగా 4 లేబర్ కోడ్లను ఏర్పాటు చేసి కార్మికుల హక్కులను కాలరాస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ విమర్శించారు. ఈ నెల 20వ తేదిన దేశ వ్యాప్తంగా నిర్వహించతలపెట్టి సమ్మెలో కార్మికులు, ఉద్యోగులు, కర్షకులు, ప్రజా సంఘాల నాయకులు, మేధావులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. అ ల గా ని పా డ ు లో జన్మించిన పుచ్చలపల్లి సుందరయ్య కుల వివక్షత మీద పోరాటం చేయడమే కాకుండా దళిత గిరిజ నాభి వృద్ధికోసం, నిరుపేదల అభ్యున్నతికి పోరాటాలు చేశారని గుర్తు చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కార్మికులు కేవలం 8 గంటలు పనిచేయాలని, 8 గంటలు విశ్రాంతి తీసుకోవాలని, మరో 8 గంటలు తన కుటుంబ సభ్యులతో గడిపే విధంగా ఉండాలని పోరాటా కార్మిక చట్టాలను సాధించుకున్నారన్నారు. ఆనాడు చోటు చేసుకున్న ఘటనలో అసువులు బాసిన కార్మికుల పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకోని ప్రపంచ వ్యాప్తంగా కార్మిక పోరాటాలు సాగుతున్నాయన్నారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.అజయ్‌కుమార్ మాట్లాడుతూ 8 గంటల పనివిధానం కోసం మేడే పుట్టిందని గుర్తు చేశారు. ఐద్వా జిల్లా కార్యదర్శి షేక్ మస్తాన్ భీ మాట్లాడుతూ పుచ్చలపల్లి సుందరయ్య ఆశయ స్ఫూర్తిని కొనసాగించేందుకు సిపిఎంకృషి చేస్తుందన్నారు. సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో పొందుపరిచినటువంటి కార్మిక చట్టాలను ప్రభుత్వాలు కాలరాయడం సరికాదన్నారు. సిపిఎం సీనియర్ నాయకులు చంద్ర రాజగోపాల్, పులిగండ్ల శ్రీరాములు, కె.పెంచలనర్సయ్య, కట్టా సతీష్‌కుమార్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

కోవూరు మైథిలి సెంటర్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రంలో మజ్జిగను పంపిణీ చేస్తున్న పారిశుధ్య కార్మికురాలు వెంకటమ్మ

తోటపల్లిగూడూరులో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-కందుకూరు :ఒంగోలు ఉపాస్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి వారి ఆధ్వర్యంలో చక్కా శవరావు సహకారంతో కందుకూరు వాసవి నగర్‌లో గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య శిబిరంలో ఉచితంగా షుగరు, బి పి, సిఆర్ పి, ఆర్ ఏ ఫాక్టర్ వైద్య పరీక్షలు నిర్వహించారు.ఉపాస్ హాస్పిటల్, ప్రముఖ ఎముకలు, కీళ్ల వైద్య నిపుణులు డాక్టర్ ప్రకాష్ చవల రోగులను పరీక్షించి మందులు అందజేశారు. ఉపాస్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం వల్ల ఎంతో మంది పేదలకు ఉపయోగకరంగా ఉంటుందని చక్క కేశవరావు రావు తెలియ చేశారు. తక్కువ వ్యయంతో కూడిన వైద్యం ప్రజలకు అందిస్తున్నా మని అందిస్తున్నామని ఉపాస్ హాస్పిటల్ డైరెక్టర్స్ డాక్టర్ ఉమాపతి చౌదరి , డాక్టర్ ప్రకాష్ చవల , డాక్టర్ అనిల్ కుమార్ , డాక్టర్ అనపర్తి శ్రీనివాసరావు తెలిపారు. అప్పల మధు , నూకల సుబ్బారావు ఉన్నారు.

సరోజినీ దేవి నర్సింగ్ విద్యార్థుల దీప ప్రజల్వన దృశ్యం

ఘనంగా దీప ప్రజ్వలన

ప్రజాశక్తి-కందుకూరు : సరోజినీ దేవి నర్సింగ్ కళాశాలలో బీఎస్సీ నర్సింగ్ మొదటి సంవత్సర విద్యార్థుల దీపప్రజ్వలన కార్యక్రమం గురువారం కళాశాల ఆవరణలో ఘనంగా నిర్వహించబడింది. ి ముఖ్య అతిథులుగా ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల టెక్నికల్ డైరెక్టర్ డా. కె. విజయ శ్రీనివాస్, ఆయన సతీమణి కె. ఇంద్రా దేవి, కళాశాల ప్రిన్సిపల్ డా. సి.హెచ్. రవికుమార్, వైస్ ప్రిన్సిపల్ వి. హరిబాబు హాజరయ్యారువిజయ శ్రీనివాస్ మాట్లాడుతూ నర్సింగ్ వత్తి ఎంతో పవిత్రమైనదని, ఇది సేవామూల్యాలపై ఆధారపడిన జీవిత విధానం అని పేర్కొన్నారు..కె ఇంద్రా దేవి మాట్లాడుతూ నేటి సమాజంలో కారుణ్యం చాలా కొరవడిందని, ప్రతి నర్సింగ్ విద్యార్థి ఇతరుల పట్ల మానవతా దృక్పథంతో వ్యవహరించాల్సిన అవసర ముందన్నారు. డా. సి.హెచ్. రవికుమార్, ప్రిన్సిపల్ , నర్సింగ్ కళాశాల హెడ్ పి. జ్యోతిమాట్లాడారు. నర్సింగ్ స్టాఫ్ మరియు విద్యార్థులు డా. కె. విజయ శ్రీనివాస్ దంపతులను ఘనంగా సత్కరించారు. నర్సింగ్ విద్యలో నేర్చుకుంటున్న విలువలు, సేవలు ప్రతిబిం బించేలా విద్యార్థులు చేసిన కళా ప్రదర్శనకు ప్రశంసలు లభించాయి.ఈ సందర్భంగా పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులకు పురస్కారాలను ముఖ్య అతిథులు అందజేశారు.

ఘనంగా మేడే వేడుకలు

సుందరయ్య జయంతిని పురస్కరించుకుని ఆయన విగ్రహానికి నివాళి అర్పిస్తున్న సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్

నవాబుపేట జలకన్య సెంటర్లో.

వెంకటేశ్వరపురం విజయా డైరీ సెంటర్లో..

పుచ్చలపల్లి సుందరయ్య విగ్రహం ఎదుట మీడియాను ఉద్దేశించి మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

31వ డివిజన్ సిపిఎం శాఖ ఆధ్వర్యంలో

20,21 డివిజన్ ప్రాంతంలో ..

ప్రజాశక్తి-నెల్లూరు

నెల్లూరు సిటీ నియోజకవర్గ పరిధిలోని అన్ని వార్డులలో మేడే సందర్భంగా పలుచోట్ల ఎర్రజెండా ఆవిష్కరణలు జరిగాయి. ఆ జెండా ఆవిష్కరణల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సిపిఎం నెల్లూరు నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు మాట్లాడుతూ పని గంటల సాధన కోసం అమెరికాలోని చికాగో నగరంలో బట్టల మిల్లు కార్మికులు చేసిన పోరాటంలో అనేకమంది ప్రాణ త్యాగాలు చేసి 140 ఏళ్ల కిందట పని గంటల చట్టాన్ని తీసుకువచ్చారన్నారు. సిపిఎం నెల్లూరు నగర కార్యదర్శి వర్గ సభ్యులు జీ నాగేశ్వరరావు, నగర కమిటీ సభ్యులు అతిమూరి శ్రీనివాసులు, సిఐటియు నాయకులు ఎం అశోక్,మట్టిపాటి శ్రీనివాసులు, లోకేష్, కామాక్షమ్మ,జై కుమార్, సునీల్,సురేంద్ర,మారుతి పాల్గొన్నారు.

ప్రజాశక్తి - లింగసముద్రం :సిఐటియు ఆధ్వర్యంలో, లింగసముద్రంలో తిరుమల శెట్టి కోటయ్య తాత మందిరం దగ్గర సిఐటియు జెండాను భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు ఎగురవేశారు.ఈ జెండా ఆవిష్కరణలో భవన నిర్మాణ కార్మికులు, అంగన్వాడి వర్కర్లు పాల్గొన్నారు. సిఐటియు జిల్లా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు నిరసనగా, కార్మిక వర్గం పెద్ద ఎత్తున పోరాడాలని పిలుపునిచ్చారు. అంగన్‌వాడీ లీడర్లు, సిహెచ్ రమాదేవి, సుగుణ, మధులత, భవన నిర్మాణ కార్మికులు ఎస్కే హజరత్,సురేష్,నాట్యమండలి గాయకుడు మిన్నెం రమేష్ బాబు పాల్గొన్నారు. పెద్దపవనిలో సిఐటియు జెండాను,సుజాత,జ్యోతి, సుల్తానమ్మ ఎగరవేశారు. సిఐటియు జిల్లా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు మాట్లాడారు. సుభాషిని, విజయలక్ష్మి, అపర్ణ,పి.రమణ, సుబ్బులు,శ్రీలత,చెంచులక్ష్మి, మమత,సరిత తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి -గుడ్లూరు/ గుడ్లూరు రూరల్

ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా గుడ్లూరులో సిఐటియు ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా జరిగాయి. సినిమా హాలు సెంటర్ నుంచి రెవెన్యూ కార్యాలయం వరకు మెయిన్ బజార్లో ర్యాలీ, ప్రదర్శన చేపట్టారు. ఆటో కార్మికులు, అంగన్‌వాడీ, ఐద్వా నాయకులు, పంచాయితీ పారిశుద్ధ్య కార్మికులు భవన నిర్మాణ కార్మికులు ఎర్ర చొక్కాలు ఎర్ర చీరలు ధరించి ర్యాలీలు పాల్గొన్నారు ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్రం నాలుగు లేబర్ కోళ్లని విధించి కార్మికుల హక్కులను కాలరాస్తోందన్నారు.సిపిఎం సీనియర్ నాయకులు మద్దిశెట్టి జాలయ్య సిఐటియు మండల అధ్యక్షులు కొట్టే వెంకయ్య, ఎస్ కె పద్మజ, సిపిఎం అనుబంధ సంఘాల నాయ ుకులు చసిపిఎం నాయకులు ఎం వెంకటేశ్వర్లు వర్ధినేని సిద్దయ్య దామ కష్ణయ్య కె నారాయణ కొమరగిరి అంజయ్య పాట్లూరు రామచంద్రయ్య రాపూర్ మాల్యాద్రిపాల్గొన్నారు .బస్టాండ్ సెంటర్లో సిపిఎం జండా మద్దిశెట్టి జాలయ్య ఎగురవేశారు. ఆటో స్టాండ్ దగ్గర సిఐటియు జెండా అఖిల గుంట జార్జి ఎగరవేశారు.

29వ డివిజన్‌లో,

ప్రజాశక్తి వలేటివారిపాలెం : ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా మండల కేంద్రంలో సిఐటియు, సిపిఎం ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా సిఐటియు జెండాను సర్పంచి సలహాదారులు సాదు హరి ప్రసాద్ ఆవిష్కరించారు. సిపిఎం జెండాను మండల సిపిఎం కార్యదర్శి మాదాల రమణయ్య ఆవిష్కరించారు. చెర్లోపాలెంలో సిఐటియు జెండాను మాజీ ఎంపీపీ బూసి అనసూయమ్మ ఆవి ష్కరించారు. ఈ కార్యక్రమాల్లో సిపిఎం వలేటివారిపాలెం, ఉలవపాడు ప్రాంతీయ కమిటీ కార్యదర్శి జీవీబీ కుమార్ మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం 4 లేబర్ కోడ్ లు తెచ్చి కార్మిక హక్కులను కాలరాసే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. సిపిఎం మండల నాయకులు దార్ల మాధవరావు, సిఐటియు వలేటివారిపాలెం మండల కార్యదర్శి సాదు చెన్నకేశవులు, కెవిపిఎస్ మండల కార్యదర్శి మంగి జకరయ్య, ఆశా వర్కర్లు జి ఆదిలక్ష్మి,ఎన్ కోటేశ్వరి, పి పద్మ, అంగన్వాడి వర్కర్లు కొల్లూరి. రాధ, కే రమాదేవి, పి రమాదేవి, మనోహరి ఉన్నారు.

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు పట్టణంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా మేడే కార్యక్రమం జరిగింది. కోటారెడ్డి హాస్పటల్ వద్ద ఉన్న టౌన్ ఆటో వర్కర్స్ జెండాని యూనియన్ అధ్యక్షులు ఎం నరసింహ ఎగరవేశారు. గవర్నమెంట్ హాస్పిటల్ వద్ద ఉన్న ఆటో వర్కర్స్ జెండాను ఆటో వర్కర్స్ యూనియన్ టౌన్ కార్యదర్శి సన్యాసి మహేష్ ఎగరవేశారు. కొవ్వూరు రోడ్ లో ఉన్న ఆటో వర్కర్స్ యూనియన్ జెండాను యూనియన్ కోశాధికారి చెంచురామయ్య ,సహాయ కార్యదర్శి కోటి ఎగరవేశారు. ఆర్టీసీ ఎస్డబ్ల్యుఎఫ్ జెండాను యూనియన్ కార్యదర్శి డి రమణయ్య ఎగరవేశారు. కార్ డ్రైవర్స్ అండ్ ఓనర్స్ యూనియన్ జెండాను లాయర్ హరి కోటేశ్వరరావు ఆవిష్కరించారు.కారు డ్రైవర్స్ అండ్ వర్కర్స్ కార్యలయం వద్ద సభ జరిగింది. ఈ సభకు లాజర్ అధ్యక్షత వహించారు. సభలో యూనియన్ నాయకులు అశోక్, కరీం, సూర్యనారాయణ, హరిబాబు, న్యాయ సేవా సమితి లాయర్లు , అధికారులు పాల్గొన్నారు. ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కందుకూరు కోటారెడ్డి హాస్పటల్ వద్ద నుండి అంబేద్కర్ బొమ్మ ,ఎన్టీఆర్ బొమ్మ మీదుగా ఆర్టీసీ డిపో వద్ద ఉన్న ఆటోస్టాండ్ వరకు ఆటోల తోటి ప్రదర్శన జరిగింది. సిఐటియు నాయకుల పేతురు, శ్రీను ,ఆటో వర్కర్స్ యూనియన్ కందుకూరు పట్టణ నాయకులు డి నారాయణ, బాజీ, రవి ,శ్రీను, మాలకొండయ్య,ఎస్‌డబ్ల్యుఎఫ్ యూనియన్ నాయకులు సురేష్, ఏ శ్రీనివాసరావు, వేమూరి వెంకటేశ్వర్లు ఐద్వా నాయకులు షాహిదా ,రమణ, సుభాషిణి, ధనలక్ష్మి, ముంతాజ్ ,ఎస్ కే అస్మా పాల్గొన్నారు.

సిపిఎం ఆధ్వర్యంలో.. కందుకూరు పట్టణంలో సిపిఎం ఆధ్వర్యంలో మేడే కార్యక్రమాలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సిపిఎం కార్యాలయం మీద ఉన్న జెండాను సిపిఎం కందుకూరు పట్టణ కార్యదర్శి ఎస్‌ఏ గౌస్ ఎగరవేశారు. అంబేద్కర్ బొమ్మ వద్ద ఉన్న సిపిఎం జెండాను సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు ఎస్.కె మున్వర్ సుల్తానా ఎగరవేశారు ఉప్పు చెరువులో ఉన్న సిపిఎం జెండాను టి వెంకట్రావు సుందరయ్య నగర్ లో ఉన్న సిపిఎం జెండాను ఎస్ కే మల్లికా ఎగరవేశారు. అనంతరం జరిగిన మేడే ప్రదర్శనలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు ఎస్ పవన్ కుమార్, ఎం పద్మ ,డి యం రాయుడు ,డి రామ్మూర్తి , బి శ్రీను పాల్గొన్నారు

కందుకూరులో..

వలేటివారిపాలెంలో..

లింగసముద్రంలో..

గుడ్లూరులో..

పొదలకూరులో ..

నెల్లూరు : ప్రపంచ కార్మికుల దినోత్సవాన్ని పురస్కరించుకోని పొదలకూరు మండల కేంద్రంలో సిఐటియు కార్యాలయం వద్ద సిపిఎం జెండాను యూటీఎఫ్ సీనియర్ నాయకులు బి వెంకటేశ్వర్లు ఆవిష్కరించి ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీ ఎమ్మార్వో ఆఫీస్ దగ్గర నుంచి బస్టాండు, గేట్ సెంటర్ కు తిరిగి మరలా బస్టాండ్ మీదుగా సిపిఎం ఆఫీస్ వరకు ర్యాలీ జరిగింది. బస్టాండ్ ప్రాంతంలో ఉన్న ఆటో స్టాండ్ నందు సిఐటియు కార్మికుల జెండాను ఆవిష్కరించడం జరిగింది. కార్మికులు మజ్జిగ చలివేంద్రాలను ఏర్పాటు చేశారు. సిపిఎం పొదలకూరు మండల బాధ్యులు అల్లాడి గోపాల్ మాట్లాడారు. మేడే స్ఫూర్తితో కార్మికులు ఐక్య పోరాటాలు చేయాలన్నారు. యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు బి వెంకటేశ్వర్లు ,మాట్లాడారు. నాయకులు మణి వెంకటేశ్వర్లు హమాలీలు ఆటో రిక్షా కార్మికులు ఆశా వర్కర్లు అంగన్వాడీ కార్యకర్తలు మధ్యాహ్న భోజన కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేశారు



పొదలకూరులో..

వాడవాడలా మే డే వేడుకలు

జిల్లాలో వాడవాడలా సిపిఎం నాయకులు కార్యకర్తలు, కార్మికులు, కర్షకులు గురువారం జెండాలను ఎగురవేసి మేడే వేడుకులను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు మేడే గొప్ప దనాన్ని వారు వివరించారు. అనంతరం మజ్జిగ చలివేంద్రాలను ఏర్పాటు చేశారు.

కావలిలో..

ప్రజాశక్తి-కావలి : సిఐటియు ఆధ్వర్యంలో కావలి పట్టణంలో వాడ వాడల్లో మేడే సందర్భంగా అరుణ పతాకాలనుఆయా ప్రాంత సీనియర్ నాయకులు ఎగురవేశారు. మున్సిపల్ కార్యాలయం వద్ద సి.ఐ.టి.యు పట్టణ కార్యదర్శి వై.కృష్ణమోహన్ సిఐటియు జెండాను ఎగురవేశారు. అక్కడి నుండి మున్సిపల్ కార్మికులు ఎర్రజెండాలతో మాగుంట పార్వతమ్మ ట్రంక్ రోడ్డుపై ర్యాలీ నిర్వహించారు. ఏరియా ఆసుపత్రి వద్ద ఆశా వర్కర్స్ యూనియన్ జెండాను ఎస్కె రెహానా బేగం ఆవిష్కరించారు. పట్టణంలో వైకుంఠపురం పెంకుల ఫ్యాక్టరీ రోడ్డు వద్ద సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య, శాంతినగర్‌లో సిపిఎం సీనియర్ నాయకులు పసుపులేటి తిరుపాలు, వెంగళరావు నగర్‌లో సీనియర్ నాయకులు భోగిశెట్టి వెంకటేశ్వర్లు సిపిఎం జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో సిపిఎం సీనియర్ నాయకులు ఎస్.వెంకయ్య, పి.తిరుపాలు, భోగిశెట్టి కృష్ణయ్య, సిఐటియు నాయకులు తురక సీనయ్య, కావలి బాబు, స్కూల్ స్వీపర్ నాయకులు ఆదిలక్ష్మి, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు గాయత్రి, రైల్వే స్వీపర్స్ నాయకులు, కార్యకర్తలు సానుభూతి పరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కావలి సిపిఎం కార్యాలయంలో మే డే సందర్భంగా గురువారం సిపిఎం సీనియర్ నాయకులు తాళ్లూరు మాల్యాద్రి అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం కావలి మండల అధ్యక్షులు పేముల సీతారామయ్య, కార్యదర్శి ఎం.రాధాకృష్ణ, కె.వి.పి.ఎస్. నాయకులు కే.జాన్, సీతారాం సింగ్, మధు, కమలాకర్, తదితరులు పాల్గొన్నారు.

యు టి ఎఫ్ ఆధ్వర్యంలో.. ఎపి ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యు.టి.ఎఫ్) ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శులు ఐ.హెచ్.ఎల్. ప్రసాద్, బెల్లం మాధవరావు అధ్యక్షతన కావలి డివిజన్‌లోని అన్ని మండల శాఖల బాధ్యులు, జిల్లా నాయకులు, యుటిఎఫ్ కార్యకర్తలు ప్రపంచ కార్మికుల దినోత్సవం – మే డేను ఘనంగా నిర్వహించారు. జిల్లా గౌరవ అధ్యక్షులు కిలారి వెంకటేశ్వర్లు మాట్లాడారు.

ఎస్.డబ్ల్యు.ఎఫ్. ఆధ్వర్యంలో.. స్థానిక ఆర్.టి.సి. డిపోలో ఎస్.డబ్ల్యు.ఎఫ్. డిపో కమిటీ ఆధ్వర్యంలో గురువారం మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఫెడరేషన్ అధ్యక్షులు డి.ఆర్. రెడ్డి ఎస్ డబ్ల్యు ఎఫ్ పతాకాన్ని ఆవిష్కరించారు. యూనియన్ సీనియర్ నాయకులు షేక్. శిలార్, వెంకయ్యలు మేడే చరిత్రను తెలియజేశారు. యూనియన్ సెక్రటరీ సి.హెచ్. వెంకటేశ్వర్లు, నాయకులు ఎం.ఎ.బేగ్, మాల్యాద్రి, కాలేషా, మధు, పిచ్చిరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో.. రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా మే డే నిర్వహించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని మున్సిపల్ డి.ఇ. సాయిరామ్ చేతుల మీదుగా 20మంది మునిసిపల్ కార్మికులకు చేతి గ్లౌజులు, చెప్పులు, టవళ్ళు వితరణ చేశారు. అధ్యక్షుడు ఆకుల రమణయ్య తోబాటు సహాధ్యక్షుడు పూడితాకు రవి కుమార్, కార్యదర్శి జలజనా భయ్య,ట్రెజరర్ యేపూరు వెంకయ్య, కార్యవర్గ సభ్యులు సుధాకర్, రహంతుల్లా ఖాన్, సచివాలయం అడ్మిన్ మల్లికార్జున్ తదితరులున్నారు.

భవన నిర్మాణ కార్మికుల ఆధ్వర్యంలో.. కావలి పట్టణంలోని లత సినిమా థియేటర్ సమీపంలో ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా గురువారం భవననిర్మాణ కార్మికులు మేడే కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎంఎల్ఎ కావ్య కృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఇందుకూరుపేటలో..

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : మండలం లోని ఇందుకూరుపేట, మైపాడు, పల్లిపాడు గ్రామాలలో మేడే వేడుకలు సిపిఎం నాయకులు, ఆటో యూనియన్ సభ్యులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఆటో కార్మిక సంఘం ప్రధాని కార్యదర్శి కోలగట్ల సురేష్ విచ్చేసి ఎర్రజెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆటో కార్మికులు మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటుచేసి ప్రజలకు అందించారు. అదేవిధంగా మైపాడు, పల్లెపాడు, లేబూరు గ్రామాలలో సిపిఎం మండల కార్యదర్శి మైపాటి కోటేశ్వరరావు, తిక్కవర సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మేడే వేడుకలు నిర్వహించారు. సిఐటియు మండల అధ్యక్షులు చాన్ బాషా, దయా సాగర్, మనోహర్, నాయుడు పాల్గొన్నారు.

దగదర్తిలో..

ప్రజాశక్తి-దగదర్తి : మే డే వేడుకలను మండల పరిధిలోని దగదర్తి జక్కా వెంకయ్య విజ్ఞాన కేంద్రంలో, విద్యుత్ కార్యాలయంలో, సున్నపుబట్టి దగ్గర ఆటో యూనియన్ దామవరం నారాయణపురం అల్లూరు రోడ్డులలో మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం జెండాను ఎగర వేశారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గోపసాని రమేష్, ఒంటేరు సుధాకర్, అనంతరం శాఖ కార్యదర్శి పెరికల మాల్యాద్రి, నారాయణ పురం శాఖ కార్యదర్శి చల్లా మాల్యాద్రి, మంద మహేష్, గొల్లపల్లి వెంకటరమణ, గోపసాని మధు, గోపసాని రవి, గొపసాని కృష్ణయ్య, మురికోం శీనయ్య, గురజాల వెంకటేశ్వర్లు, గాలి ప్రసాదు, రామిశెట్టి సీనయ్య, కర్ర వేణు, ఆటో యూనియన్ నాయకులు నారాయణ, వెంకటేశ్వర్లు, నరేష్, విద్యుత్ శాఖ కార్మికులు, నాయకులు వెంకటేశ్వర్లు, హరిబాబు, మనీ, తదితరులు పాల్గొన్నారు.

ఉదయగిరిలో..

ప్రజాశక్తి-ఉదయగిరి : మండల కేంద్రంలోని కొత్తపల్లి, బిజ్జంపల్లి, కుర్రపల్లి బిసి కాలనీలో సిపిఎం శాఖ ఆధ్వర్యంలో గురువారం కార్మిక జెండా ఎగురువేశారు. అనంతరం స్థానిక ఎస్‌డబ్ల్యుఎఫ్ ఆర్‌టిసి డిపో కార్యాలయ ఆవరణంలో అధ్యక్షులు వెంకటేశ్వర్లు, బస్టాండ్ సెంటర్‌లో పార్టీ జెండాను టౌన్ శాఖా కార్యదర్శి మాజీ సిపిఎం కార్యదర్శి ఫర్దిన్ భాషా పార్టీ కార్యాలయంలో ప్రాంతీయ కార్యదర్శి కోడె రమణయ్య జెండాను ఎగరవేసి రెడ్ సెల్యూట్ చేశారు. ఈ సందర్భంగా ప్రాంతీయ కార్యదర్శి కోడె రమణయ్య కాకు వెంకటయ్య పలువురు సంఘ నాయకులు మాట్లాడారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు గడ్డం నాగేశ్వరరావు, ఎస్ డబ్ల్యు ఎఫ్ నాయకులు ఎస్దాని, అధ్యక్షులు వెంకటేశ్వర్లు, సుదర్శన్, నరసయ్య, కామాక్షమ్మ, వెంకటేశ్వర్లు, పలు ప్రజా సంఘాల నాయకులు, శాఖ సభ్యులు బత్తల నాగరాజు, కూర్మయి పెంచలరాజు, తిరుపతి నాగరాజు, చల్ల వెంకటాద్రి, తిరుపతి శివ, వల్లెపు నవీన్, కార్మికులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సంగంలో విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద విద్యుత్ సిబ్బంది కార్మిక దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ స్టేషన్ ముందు విద్యుత్ సిబ్బంది సిఐటియు జెండాను ఆవిష్కరిం చారు. కార్మికుల ఐక్యత వర్ధిల్లాలని నినాదా లు చేశారు. విద్యుత్‌శాఖ సిబ్బంది, సిపిఎం నాయకులు మురళి పాల్గొన్నారు.

వరికుంటపాడులో..

ప్రజాశక్తి-వరికుంటపాడు : వరికుంట పాడు కరెంటు సబ్‌స్టేషన్ ప్రాంగణంలో సిఐటియు ఆధ్వర్యంలో మేడే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. తొలుత సిఐటియు పతాకాన్ని ప్రధాన కార్యదర్శి మట్టి హరి నారాయణ ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల సిఐటియు అధ్యక్షులు ఏనుగు రమణారెడ్డి, సామాజిక కార్యదర్శి చంచల ఓబయ్య, ఏసు, చెన్నకేశవులు, కరెంటు డిపార్ట్మెంట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

బిట్రగుంటలో..

ప్రజాశక్తి-బిట్రగుంట : బిట్రగుంటలోని సిపిఎం కార్యాలయంలో మే డే వేడుకలు బోగోలు సిపిఎం సీనియర్ నాయకులు తుమ్మల వెంకయ్య ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ వర్కర్స్, ఆటో యూనియన్ నాయకులు, భవన నిర్మాణ కార్మికులతో కలిసి జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఎం సీనియర్ నాయకులు తుమ్మల వెంకయ్య మాట్లాడారు. కార్యక్రమంలో మండల సిఐటియు ఉపాధ్యక్షులు అన్వర్ భాషా, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు బాదుల్లా, రామయ్య, సిపిఎం సీనియర్ నాయకులు, భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

మర్రిపాడులో..

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలో ప్రపంచ కార్మికుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. బస్టాండ్ సెంటర్‌లో సిపిఎం జెండాను సిఐటియు మండల కార్యదర్శి బత్తల రత్నయ్య ఆవిష్కరించి, జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎపి రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మూలి వెంగయ్య పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి రహంతుల్లా, సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు రత్నయ్య, శ్రీనివాసులు, ఐద్వా మండల నాయకురాళ్లు శ్యామలమ్మ, ప్రమీల, వ్యవసాయ సంఘం నాయకులు తిరుపతి, నందవరంశాఖ నాయకులు మహమ్మద్ గౌస్, సీనియర్ నాయకులు సూర్యనారాయణ, అహ్మద్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అల్లూరు : మండల పరిధిలోని బసవరెడ్డి శంకరయ్య స్మారక భవనంలో గురువారం కార్మిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా కార్యాలయంపై జండా ఎగరవేశారు. ఈ సందర్భంగా సిపిఎం టౌన్ కార్యదర్శి షేక్ రషీద్, మండల డివిజన్ కమిటీ సభ్యులు పాటి భాస్కర్ మాట్లాడారు. కార్యక్రమంలో సిపిఎం అల్లూరు, దగదర్తి మండలాల కమిటీ కార్యదర్శి గోపసాని రమేష్, సిఐటియు ఆశా వర్కర్ల జిల్లా ఉపాధ్యక్షురాలు కంచుబట్ల విజయలక్ష్మి, నేతగాని రమణయ్య, మాలపాటి వెంకయ్య, ఆశాలు పాల్గొన్నారు.

అల్లూరులో..

ఎఎస్‌పేటలో..

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : మండలంలోని స్థానిక విద్యుత్ శాఖ కార్యాలయంలో మండల పరిధిలో పనిచేస్తున్న విద్యుత్ కార్మికులు ఎరుపు రంగు దుస్తులు ధరించి, జెండాను ఎగరవేశారు. అనంతరం కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేసి, మే డేను ఘనంగా నిర్వహించారు.

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : మండల కేంద్రం లోని సిపిఎం మండల కార్యదర్శి మొగల్ నిస్సార్ అహ్మద్ ఆధ్వర్యంలో ప్రపంచ కార్మికుల దినోత్సవ మే డే సందర్భంగా సిపిఎం పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా కౌలు రైతుసంఘం నాయకులు గంటా లక్ష్మీపతి, మండల నాయకులు షేక్.దిలియాజ్, పెద్దబ్బీపురం సిపిఎం సీనియర్ నాయకులు డిసి వెంగయ్య, అస్లాం, సిఐటియు మండల నాయకులు గయాజ్, కార్యకర్తలున్నారు.

వింజమూరులో..

ప్రజాశక్తి-వింజమూరు : వింజమూరు పాతబస్టాండ్ సెంటర్‌లో సిఐటియు మండల కార్యదర్శి భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం సిపిఎం జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సిఐటియు గౌరవ అధ్యక్షులు కామాక్షయ్య, అధ్యక్షులు తిరుమలయ్య, రైతు సంఘం నాయకులు బయన్న, భవన నిర్మాణ కార్మికులు మోదిన్, ఖాదర్బాషా ఆశా వర్కర్లు రాజేశ్వరి, విజయలక్ష్మి, జ్యోతి, నూర్జాన్, యుటిఎఫ్ నాయకులు చంచలబాబు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.


దుత్తలూరులో..

ప్రజాశక్తి-దుత్తలూరు : మండల కేంద్రమైన దుత్తలూరు బస్టాండ్ సెంటర్‌లో సిపిఎం సిఐటియు ఆధ్వర్యంలో మేడే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముందుగా సిఐటియు పతాకాన్ని ప్రధాన కార్యదర్శి గుజ్జులా మల్లిఖార్జున ఆవిష్కరించారు. కార్యక్రమంలో దుత్తలూరు ప్రాంతీయ కార్యదర్శి గుజ్జులా మల్లిఖార్జున, సిఐటియు మండల అధ్యక్షులు దాసరి ఓబుల్ రెడ్డి, కార్యదర్శి నెలటూరి సింహాద్రి, రైతు సంఘం కార్యదర్శి పచ్చవ వెంకటేశ్వర్లు, మహిళా శాఖ కార్యదర్శి గుజ్జులా లక్ష్మీ నరసమ్మ, దత్తలూరు శాఖ కార్యదర్శి దాసరి పెద గంగయ్య, పార్టీ కార్యకర్తలు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉలవపాడు : ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా ఉలవపాడు మండలంలో సిఐటియు, సిపిఎం ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా జరిగాయి. కరేడు ర్యాంపు లోని పిటిపి ఫ్యాక్టరీ వద్ద సిఐటియు, పి టి పి స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మేడే వేడుకలు జరిగాయి. ఆ యూనియన్ జెండాను యూనియన్ అధ్యక్షులు సవరం శ్రీనివాసులు ఆవిష్కరించారు.

ఉలవపాడులో..

కార్యక్రమాలలో ప్రాంతీయ కమిటీ కార్యదర్శి జీవీబీ కుమార్ మాట్లాడారు. కార్యక్రమంలో ఏలూరి నాగార్జున, గంజి శ్రీనివాసులు, ఎస్ డి గౌస్ బాషా, మల్లవరపు అంకమ్మ రావు, పి మస్తాన్‌బీ, చిలకా శ్రీనివాసులు పాల్గొన్నారు.

బుచ్చిలో..

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : పట్టణంలోని వైయస్సార్ బస్టాండ్ ప్రాంతంలో గురువారం సిఐటియు హమాలీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సిఐటియు జెండా ఆవిష్కరించారు. అనంతరం మజ్జిగ చలివేంద్రం ప్రారంభించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు మల్లికార్జున, పొతంశెట్టి శ్రీనివాసులు, జానీ బాషా, ఖాదర్ బాషా, దత్త శ్రీ కోటయ్య, పడవల సుబ్రహ్మణ్యం, గాంధీ, సునీల్, ఆనంద్, చిరంజీవి పాల్గొన్నారు. వ్యకాస జిల్లా అధ్యక్షులు జొన్నలగడ్డ వెంకమరాజు పాల్గొన్నారు. అనంతరం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండు సెంటర్ నుంచి 300 మందికి పైగా ఘనంగా ర్యాలీ నిర్వహించారు.

కోవూరు యుటిఎఫ్..

ప్రజాశక్తి-కోవూరు : కోవూరు ప్రాంతీయంగా స్థానిక మంద బయలు సెంటర్లో ఐకోపాధ్యాయ ఫెడరేషన్ ఘనంగా మేడే వేడుకల్ని నిర్వహించింది. మే డే సందర్భంగా యుటిఎఫ్ జెండాని జిల్లా కార్యదర్శి కె భారతి ఆవిష్కరించారు. అనంతరం యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ ఖాజావలి మేడే ప్రాముఖ్యత తెలియజేసి భారతదేశంలో కార్మిక వర్గం సాధించుకున్న హక్కులను ఎలా నిలబెట్టుకోవాలో తెలియ జేశారు. అనంతరం మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో కోవూరు మండల ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, మాలకొండయ్య, రహమతుల్లా, శ్రీశైల, విడవలూరు మండల ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు, అల్లూరు యూత్ నాయకులు బి వెంకయ్య, భాస్కర్ రెడ్డి, పోలయ్య, జయ ప్రకాష్, ఉమామహేశ్వరరావు, హజరత్ తదితరులు పాల్గొన్నారు.

కోవూరులో..

కోవూరు సిపిఎం ఆధ్వర్యంలో.. కోవూరు సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా జరిగాయి. పట్టణంలో మంద బయలు సెంటర్, మైథిలి సెంటర్, పెళ్లకూరు కాలనీ, బజార్ సెంటర్, పడుగు పాడు, గుమ్మళ్ల దిబ్బ, పోతిరెడ్డి పాలెం, గంగవరం, పాటూరు, పాటూరి పల్లిపాలెం, తదితర గ్రామాలలో మేడే వేడుకలు ఘనంగా జరిగాయి. తొలుత మంద బయలు సెంటర్లో జెండా ఆవిష్కరణ జరిగింది. ఆ తర్వాత సిపిఎం వవ్వేటి సుబ్బారెడ్డి, కష్టారెడ్డి స్థూపం దగ్గర నివాళు లర్పించారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మన్నూరు భాస్కరయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక వర్గం వ్యతిరేక విధానాల్ని అవలంభిస్తుందని, లేబర్ కోడ్‌లను రద్దు చేసిందని, రైతు నల్ల చట్టాల్ని ఇప్పటికే అమలు చేస్తుందని, పెట్టుబడిదారులకు ఊడిగం చేస్తుందని మాట్లాడారు. అనంతరం జక్కా శేషమ్మ పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయనకి జయంతి నివాళులర్పించారు. అనంతరం మైథిలి సెంటర్‌లో వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర కన్వీనర్ గుంజి దయాకర్ మాట్లాడారు. కార్యక్రమంలో శేషయ్య, రైతు సంఘం మండల కార్యదర్శి ఎస్‌కె బాబు, ఆవాజ్ జిల్లా నాయకులు చాన్‌బాషా, సుబ్బారావు, హరి, బాబు, సురేష్, విజయ్,అఫ్రోజ్, రమేష్, సర్దార్, యు.వి.రమణయ్య, పెద్దబ్బయ్య, పాతిమా, నాగరాజు, ఖాజావలి, హరి, ఖాజావలి, వవ్వేటి మల్లికార్జున, ఎ.రవికుమార్, ఎస్‌కె నజీర్, మస్తాన్, షాహుల్, ఆర్‌టిసి నజీర్, గోవిందమ్మ, తదితరులు పాల్గొన్నారు.

విడవలూరులో..

ప్రజాశక్తి-విడవలూరు : సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు తుళ్లూరు గోపాల ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులు కార్యకర్తలు మండలంలోని అన్ని గ్రామాల నుంచి భారీగా తరలొచ్చారు. పార్టీ జెండా ఎగరవేసి నినాదాలు చేస్తూ పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు అనంతరం సీతా పోలయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు అనంతరం మజ్జిగ చలివేంద్ర ఏర్పాటు చేశారు.

అదేవిధంగా గాదెలదిన్నె గ్రామంలో కార్యదర్శి కొడిమెర్ల సుధీర్ ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమం లో నాయకులు వెంకట రాయులు, సూరి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

జెఎస్ ట్రస్ట్‌లో..

జెఎస్ ట్రస్టు ఆధ్వర్యంలో.. జెఎస్ ట్రస్ట్ లో మేడే జెండా ఆవిష్కరణ కార్యక్రమం మజ్జిగ పంపిణీ జరిగింది. మేడే జెండాను రైతు సంఘం నాయకులు పులిగండ్ల శ్రీరాములు ఎగురవేశారు. మజ్జిగ పంపిణీ కార్యక్రమం సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ ప్రారంభించారు. మేడే ప్రాధాన్యత ను చంద్ర రాజగోపాల్ తెలియజేశారు. ఈ ట్రస్ట్, ప్రజాశక్తి సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తోటపల్లి గూడూరు : మండలంలోని ఇస్కపాళెం సెంటర్‌లో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్ర మానికి సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పులిగండ్ల శ్రీరాములు, ఈపూరు లక్ష్మయ్య, మారు బోయిన రాజా, నాశిన పరుశరామయ్య, గోపీగౌడ్, శంకర య్య, గోపి, పచ్చ మధు, వేగూరు వెంకయ్య, కాల్తిరెడ్డి రవణమ్మ, మధుసూదనమ్మ రేవతి, మస్తానమ్మ తదితరులు పాల్గొన్నారు.

రైల్వే గూడ్స్ షెడ్ ఆధ్వర్యంలో..

రైల్వే గూడ్స్ షెడ్ ఆధ్వర్యంలో.. మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ జెండా ఆవిష్కరణ చేశారు. గూడ్స్ షెడ్డు నుంచి రైల్వేస్టేషన్ వరకు ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో మూలం ప్రసాద్, జానా లక్ష్మయ్య, వేణు, వెంకట రత్నం, రామచంద్రయ్య, కేశవులు, వేగూరు శంకరయ్య, భద్రయ్య, తదితరులున్నారు.

నెల్లూరు రూరల్‌లో..

నెల్లూరు రూరల్ మండలంలో నెల్లూరు రూరల్ మండలంలోని పొట్టేపాలెం దేవరపాలెం ములుమూడి సౌత్ మోపూరు పాత వెల్లంటి కొత్త వెల్లంటి, సజ్జాపురం మటెంపాడు, దొంతాలి, మాదరాజ గూడూరు గ్రామాలలో మేడే సందర్భంగా జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఆలూరు తిరుపాలు మండల కార్యదర్శి పూడిపర్తి జనార్దన్ మాట్లాడారు. కార్యక్రమంలో పొట్టేపాలెం చంద్రమౌళి, ముత్యాల నాగయ్య, ఎడవల్లి రమణయ్య, ఏటూరు సాంబయ్య, ఎ గోలు భాస్కర్, గడ్డం వెంకటేశ్వర్లు, అట్లా అనిల్, ఎస్కె అమీర్ బాషా, అబ్దుల్లా, బాలు ఆదిశేషయ్య, జాన లక్ష్మీ ప్రసాద్ అనంతయ్య, పి చెంచయ్య, సుబ్రహ్మణ్యం, జి వెంకట రమణయ్య, మరి మేసి. కామక్షయ్య, బి వెంకటసుబ్బయ్య గుంటి.నాగరాజు ఎన్ని రమణయ్య, శ్రీపతి దయాకర్, శ్రీపతి వెంకయ్య, జి సుధీర్, ఎంవి రమణ, మబ్బు పుల్లయ్య పాల్గొన్నారు.

సౌత్ మోపూరులో..

సిపిఐ ఆధ్వర్యంలో...

ప్రజాశక్తి-నెల్లూరు రూరల్ మండలం లోని సౌత్‌మోపూర్ గ్రామంలో మేడే కార్యక్రమాన్ని చాలా ఉత్సాహంగా గ్రామ ప్రజలు, కార్మికులు జరుపుకున్నారు. ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా మాజీ కార్యదర్శి, సీనియర్ కమ్యూనిస్టు నాయకులు పముజుల దశరథ రామయ్య పాల్గొన్నారు. సౌత్‌మోపూర్, కొత్త వెల్లంటి, పాత వెల్లంటి, కందమూరు, కొమ్మరపూడి, కొండ్లపూడి, మొగళ్లపాలెం తదితర గ్రామాల్లో మేడే కార్యక్రమాన్ని కార్మికులంతా చాలా ఉత్సాహంగా జరుపుకొని ప్రపంచానికి తెలియజేశారు. సిపిఐ మండల కార్యదర్శి చిన్న వెంకయ్య, సహాయ కార్యదర్శి వై.ఆదినారాయణ జిల్లా చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పముజుల.హరి, సౌత్‌మోపూర్ ఉప సర్పంచ్ సల్ల నరసయ్య, గ్రామ సిపిఐ కార్యదర్శి సాదేపల్లి శ్రీరాములు, మారెమ్ సుబ్బారావు, ఆదిశేషయ్య, శివప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

టిడిపి ఆధ్వర్యంలో... కావలి పట్టణంలోని ఆర్‌టిసి బస్టాండ్‌లో టిఎన్‌టియుసి ఆధ్వర్యంలో, లత థియేటర్ వద్ద భవన నిర్మాణ కార్మికుల ఆధ్వర్యంలో నిర్వహించిన మే డే వేడుకల్లో కావలి ఎంఎల్ఎ కావ్య క్రిష్ణారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, కండ్లగుంట మధుబాబు నాయుడు, పొట్లూరి శ్రీనివాసులు, పోతుగంటి శ్రీకాంత్, తటవర్తి వాసు, తిరివీధి ప్రసాద్, శానం హరి, పల్లవు మోహన్, ఆయా కార్మిక సంఘాల నాయకులు, పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అనంతసాగరం : మండలంలో మేడే వేడుకలను సిపిఎం నాయకులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు మంగళ పుల్లయ్య, జిల్లా కమిటీ సభ్యులు అన్వర్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కొడవలూరు: మండలంలో మేడే వేడుకలు సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో గోనె దయాకర్, తలారి నరసింహులు, దేవదానం, మాబాషా, ప్రసన్నకుమార్, యానాదయ్య పాల్గొన్నారు.

మేకపాటి, బొమ్మిరెడ్డిలకు సత్కారం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు నియోజకవర్గ మాజీ ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డిని, మాజీ జెడ్‌పి చైర్మన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డిలను గురువారం నెల్లూరులోని మేకపాటి నివాసంలో వైసిపి రాష్ట్ర మున్సిపల్ విభాగ ప్రధాన కార్యదర్శిగా నియమితు లైన అల్లారెడ్డి ఆనంద్ రెడ్డి ఘనంగా సత్కరించారు. వారిని శాలువాలతో సత్కరించి పుష్పగుచ్ఛాలు అందజేసి తనను రాష్ట్రస్థాయి పదవికి ఎంపిక చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో రాష్ట్రస్థాయి పదవి లభించడంపై హర్షం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో అందరి సమిష్టి సహకారంతో పార్టీ మరింత బలోపేతానికి కృషి చేస్తానని ఆనంద్ రెడ్డి పేర్కొన్నారు.

కాటన్ సంచులు పంపిణీ

ప్రజాశక్తి-కావలి : కావలి టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మే డే సందర్భంగా గురువారం కావలి పట్టణ రైతు బజార్ వద్ద పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని, "ప్లాస్టిక్ కవర్లు వద్దు – గుడ్డ సంచులే ముద్దు అంటూ 1000 గుడ్డ సంచులు ఉచితంగా పంచారు. కార్యక్రమంలో హ్యాపీ సేవాసంస్థ అధ్యక్షులు సయ్యద్. ఘనిబాషా, టైలర్స్ అసోసిషన్ అధ్యక్షులు ఎం.రమేష్, గౌరవసలహాదారులు పెంచలయ్య, కోశాధికారి పి.వేణు, ఆర్గనైజర్ షేక్.జమీర్, కమిటీ సభ్యులు శ్రీను, శ్రీహరి, గోపి, వెంకట్రావు, రమేష్, రామారావు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

సబ్‌జైల్లో న్యాయవిజ్ఞాన సదస్సు



ప్రజాశక్తి-కావలి : కావలి సబ్ జైలులో హైకోర్టు కోర్టు ఆదేశాల మేరకు గురువారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా కావలి మండల లోక్ అదాలత్ చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి ఎం.శోభ, ముఖ్య అతిథులుగా హాజరైనారు. కార్యక్రమంలో లోక్ అదాలత్ సభ్యులు ఎం.మాలకొండా రెడ్డి, న్యాయవాది ఇస్కలసాయి ప్రసాద్ పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్ జాతీయ పురస్కారానికి బీదా లక్ష్మానంద ఎంపిక

ప్రజాశక్తి - కావలి

కావలి రెడ్‌క్రాస్ వాలంటీర్, విపత్తు నిర్వహణ శిక్షకుడు, రక్తదాన ప్రేరేపకుడు బీదా లక్ష్మానంద ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జాతీయ పురస్కారానికి ఎంపికయ్యారు. గత 12 సంవత్సరాల నుండి కావలి రెడ్‌క్రాస్ వాలంటీర్ గా, విపత్తు నిర్వహణ రాష్ట్ర శిక్షకునిగా స్వచ్ఛందంగా సేవాలందిస్తున్న లక్ష్మానంద ప్రస్తుతం బోగోలు మండలం బిట్రగుంట గ్రామ సచివాలయంలో సర్వేయర్‌గా పనిచేస్తున్నారు. 2012 సంవత్సరంలో కావలి విశ్వోదయ ఇంజనీరింగ్ కళాశాలలో రెడ్‌క్రాస్ వరల్డ్ రెడ్‌క్రాస్ డే సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో లక్ష్మనందకు రెడ్‌క్రాస్ ఉద్యమంతో పరిచయం కలిగి, రెడ్ క్రాస్ వాలంటీర్‌గా మారాడు. రెడ్‌క్రాస్ పలు శిక్షణలు పొందిన లక్ష్మానంద, విపత్తు నిర్వహణ శిక్షకునిగా రాష్ట్ర వ్యాప్తంగా 6వేల మందికి శిక్షణ ఇచ్చారు. దాదాపు 20వేల మందిని రక్తదాతలుగా మార్చారు. గత గోదావరి పుష్కరాల సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో 7మందిని కాపాడి, ముఖ్యమంత్రి ప్రశంసాపత్రం పొందడంతో పాటు, వివిధ సందర్భాలలో రోడ్డు ప్రమాద బాధితులను ప్రథమ చికిత్స ఇచ్చి, సకాలంలో ఆసుపత్రులకు చేర్చడం ద్వారా 13మంది ప్రాణాలు కాపాడాడు. కావలి రెడ్‌క్రాస్ బృంద నాయకుడిగా హుదూద్ (విశాఖపట్నం), తిత్లీ (శ్రీకాకుళం) తుఫానులు, చెన్నై, కేరళ వరద బాధితులకు కావలి, నెల్లూరు ప్రజలు అందించిన సహాయ సామాగ్రిని పంపిణీ చేశారు. గోదావరి, కృష్ణా పుష్కరాల సందర్భంగా యాత్రికులు, భక్తులకు సేవలు అందించారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, కేంద్ర కమిటీ యువ వాలంటీర్లను ప్రోత్సాహించాలనే ఉద్దేశ్యంతో నూతనంగా ఉత్తమ యువ వాలంటీర్ అవార్డును ఏర్పాటు చేసింది. 2023–24 సంవత్సరానికి గానూ లక్ష్మానంద ఆ పురస్కారానికి ఎంపికై ఆ అవార్డును అందుకొంటున్న మొదటి వ్యక్తిగా లక్ష్మనంద నిలిచారు. ఈ అవార్డును 13వ తేదీన రాష్ట్రపతి భవన్‌లో జరిగే జాతీయ జనరల్ బాడీ సమావేశంలో జాతీయ రెడ్‌క్రాస్ చైర్మన్, కేంద్ర ఆరోగ్యశాఖా మంత్రి జయప్రకాశ్ నడ్డా బహూకరిస్తారు. అవార్డుకు ఎంపికైన బీదా లక్ష్మనందను కావలి ఆర్‌డిఒ ఎం.సన్నీ వంశీకృష్ణ, రెడ్‌క్రాస్ రాష్ట్ర చైర్మన్ వై డి రామారావు, వైస్ చైర్మన్ జగన్మోహన్‌రావు, కోశాధికారి పి.రామచంద్ర రాజు, ప్రధాన కార్యదర్శి, విశ్రాంత ఐఎఎస్ అధికారి అశ్వనికుమార్ పరిడా, కావలి రెడ్‌క్రాస్ ఉపాధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవికుమార్, చైర్మన్ డి రవిప్రకాష్, సభ్యులు అభినందించారు.

కూటమి ప్రభుత్వానికే సంక్షేమం సాధ్యం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

ప్రజా సంక్షేమం ఒక్క కూటమి ప్రభుత్వానికే సాధ్యమని సర్వేపల్లి నియోజకవర్గం సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. తోటపల్లిగూడూరు మండలం విలుకానిపల్లి గ్రామంలో గురువారం, పింఛన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ పింఛన్ల పెంపుదల తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమైందన్నారు. ఈ ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని ప్రశంసించారు. కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి బొమ్మి సురేంద్ర, ప్రధాన కార్యదర్శి ముత్యాల శ్రీనివాసులు, స్థానిక సర్పంచ్ గోపిరెడ్డి పావని, రాష్ట్ర, పంచాయతీ ఛాంబర్ కార్యదర్శి గోపిరెడ్డి వెంకటేశ్వర్లు యాదవ్, చేవూరి శ్రీనివాసులు, తోవగుంట శివయ్య నాయుడు, మన్నెం జితేంద్ర గౌడ్, నెల్లిపూడి సుధాకర్, సొరకత్తి శ్రీనివాసులు, ఉడతా శ్రీనివాసులు, మల్లికార్జున, కష్ణయ్య, రాఘవయ్య శ్యాంసుందర్, సుజిత్, నిఖిల్ దినేష్, భరత్, టిడిపి నేతలు కార్యకర్తలు అభిమానులు అధిక పాల్గొన్నారు. అనంతరం కొత్తపాలెం గ్రామంలో హరిజనవాడ నుంచి ఇరుకుగా ఉన్న స్మశానం రహదారి వెడల్పు, రోడ్డు నిర్మాణ పనులను స్థానిక టిడిపి నేత మాజీ సర్పంచ్ చేవూరు శ్రీనివాసులు ప్రారంభించారు. ఈ సందర్భంగా చేవూరి శ్రీనివాసులు ఎమ్మెల్యే సోమిరెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్, ఉపసర్పంచ్ శ్రీహరి, చంద్రమోహన్, గ్రామస్తులున్నారు.

బోగోలు ఎఒ గోవిందరావు మృతి

ప్రజాశక్తి-బిట్రగుంట


గోవిందరావు (ఫైల్)

బోగోలు ఎంపిడిఒ కార్యాలయంలో అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ (ఎఒ) పని చేస్తున్న గోవిందరాజు అనారోగ్య కారణాలతో గురువారం మృతి చెందారని కార్యాలయ సిబ్బంది తెలిపారు. గోవిందరాజు మృతికి మండలంలోని వివిధ అధికారులు సంతాపం తెలియజేశారు. గోవిందరాజు అంత్యక్రియలు వారి స్వస్థలమైన అల్లూరులో శుక్రవారం జరుగుతాయని కార్యాలయ సిబ్బంది తెలిపారు.

ఆరోపణలపై విచారణ..

ప్రజాశక్తి - ఉదయగిరి

ఇటీవల సిబ్బందిపై వస్తున్న ఆరోపణలపై విచారణ చేపడుతున్నట్లు అటవీశాఖ రేంజ్ అధికారి బిఎస్ కుమార్ రాజా తెలిపారు. గురువారం స్థానిక కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఇటీవల ఆఫీస్ సిబ్బందిపై వస్తున్న ఆరోపణలపై ఒక టీమును ఏర్పాటు చేసి విచారణ చేపడుతున్నామన్నారు. విచారణ అనంతరం చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. అడవులను వన్నె ప్రాణులను హింసించిన వేటాడిన వృక్షాలను నరికి అక్రమంగా తరలించిన అట్టివారిపై చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. అటవీ రక్షణ ప్రతిఒక్కరీ బాధ్యతని అక్రమ రవాణాపై ఎటువంటి సమాచారం ఉన్న ఆయా గ్రామాల ప్రజలు సమాచారం ఇవ్వాలన్నారు. అటవీ సంపద అక్రమ నివారణకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామన్నారు.

రిజర్వేషన్ కౌంటర్ ప్రారంభం

ప్రజాశక్తి-బిట్రగుంట : గత ఏడాది నుండి తొలగించిన బిట్ర గుంట రైల్వే రిజర్వేషన్ కౌంటర్ మే 1వ తేదీ బిట్రగుంట లో రైల్వే రిజర్వేషన్ కౌంటర్‌ను పునరుద్ధరించారు. ఈ సందర్భంగా బోగోలు మండలం సిపిఎం నాయకులు తుమ్మల వెంకయ్య, రామయ్య, అన్వర్ భాష,, రైల్వే పెన్షన్ అసోసియేషన్ సభ్యులు నూకసాని శ్రీనివాసులు, రైల్వే అభివృద్ధి కమిటీ సభ్యులు నూరుద్దీన్ మాట్లాడారు. కార్యక్రమంలో రిటైర్డ్ రైల్వే యూనియన్ నాయకులు పులిందల గోవింద రాజులు బంక రాజన్న, ఎన్ఎస్ యాదవ్ మానవ హక్కుల సంఘం అధ్యక్షులు దాసరి సునీల్, షేక్ జహీర్, ఫ్రాన్సిస్ ఆరోగ్యరాజ్ విజయ ప్రతాప్ రెడ్డి, బిట్రగుంట రైల్వేస్టేషన్ సూపరింటెండెంట్ మురళీధర్ పాల్గొన్నారు.



గిరిజన కాలనీలో అన్నదానం

ప్రజాశక్తి-కావలి : పట్టణంలో బుడంగుంట గిరిజన నివాస ప్రాంతాలలో పాతవూరు కృష్ణుడు బొమ్మ ప్రాంత నివాసులు ముసునూరు పిచ్చయ్య చతుర్ధ వర్ధంతి సందర్భంగా గురువారం ఆయన తనయులు ముసునూరు వెంకటేశ్వర్లు, ముసునూరు వెంకయ్య బాబు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ది పూర్ పీపుల్స్ వాలంటరీ ఆర్గనైజేషన్ అధ్యక్షులు డాక్టర్ చేవూరు చిన్న మాట్లాడుతూ మానవ సమాజంలో మానవత్వం అడుగంటుతుందని, ఒకరిపై ఒకరు ప్రేమ, కరుణ చూపించాలని, మానవ ప్రేమ మానవ ఆదర్శమన్నారు.

స్వచ్ఛ గ్రామాలకు ప్రజలు సహకరించాలి

ప్రజాశక్తి-కోవూరు : గ్రామాలన్నీ స్వచ్ఛ గ్రామాలుగా తయారయ్యేందుకు ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించాలని గ్రామ సర్పంచ్ పొబ్బారెడ్డి వేణుగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. కోవూరు మండలం, లేగుంటపాడు గ్రామంలో గురువారం ఇఒపిఆర్‌డి శ్రీనివాసులు, ఎంపీటీసీ సభ్యులు శ్రీనివాసరెడ్డితో కలిసి గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఇఒపిఆర్‌డి మాట్లాడుతూ గ్రామస్తులు చెత్తను తడి అంబాసిడర్లకు అందజేయాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

పేరు మార్పు / సవరణ

నేను బొట్లగూడూరు సాయి నాగశ్రావణి (B.S.N.శ్రావణి), D/o. బొట్లగూడూరు శేషగిరి, నివాసం : 22–1–62/5, సాయినగర్, కోవూరురోడ్డు, కందుకూరు, నెల్లూరుజిల్లా–523105

నా కుమార్తె ఆధార్‌కార్డులో ప్రస్తుతం చీమలమర్రి లక్ష్మి హంసిని, D/o B.S.N. శ్రావణి అని నమోదు కాబడినది. ఇప్పుడు పేరుమార్పు / సవరణ చేసుకోగా క్రొత్తపేరు హంసిని చీమలమర్రి, D/o B.S.N. శ్రావణి (బొట్లగూడూరు సాయి నాగశ్రావణి) **(HAMSINI CHEEMALAMARRI, D/O B.S.N. SRAVANI (BOTLAGUDURU SAI NAGA SRAVANI)** గా మార్పు చేయటం జరిగినది. నేటి నుండి నా కుమార్తె పేరు పైన తెలిపిన కొత్త పేరుతో పిలవబడును. (ఆధార్‌లో మరియు 10వ తరగతి మార్కుల జాబితాలో మార్పు కొరకు).